ఒకనాటి సాయంత్రం ఆఫీసునుంచి వచ్చి ఒంటరిగా గదిలో కూర్చొని, కాన్సంట్రేషన్‌గా వ్రాసుకొంటున్నాను.

ఉన్నట్లుండి తలుపు మీద ఎవరో మునివేళతో కొట్టిన శబ్దం వినిపించి, తల ఎత్తి చూశాను. ఎదురుగా ఓ యువతి! మిలమిలలాడే ఆమె కాటుక కళ్ళు చూశాక నా దృష్టి మరోదిక్కుకు మరలలేదు. మంత్రం వేసినట్లు అలా చూస్తూండి పోయాను!

"నమస్తే" చిరునవ్వుతో ఒక అడుగు ముందుకు వేసింది.

నవ్వినప్పుడే చూడాలి ఆమె అందాన్ని .. ఆ నవ్వు సమ్మోహనాస్త్రంగా పనిచేస్తుంది ఎదుటివాళ్ళమీద.

"నమస్తే... నమస్తే" అన్నాను ఏదో మైకం నుంచి తేరుకున్నట్లు చిరునవ్వుతూ.

"నా పేరు వశిని..." అంటూ తన వివరాలు కూడా కొన్ని చెప్పింది.

వశిని మా మేడ క్రింది వాటాల్లో ఒక దాంట్లో ఉంటున్న విశాలమ్మ టీచరుగారి కూతురు... కాలేజీలో చదువుతోంది ... నేను ఈ యింట్లోకి అద్దెకువచ్చి ఎంతో నాలుగురోజులు కూడా కాలేదు ... అదీ కాకుండా నేను నా ఆలోచనలు తప్పించి ఎదుటివాళ్ళగురించి అంతగా పట్టించుకోను.

"మీరు మేడమెట్లు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు మిమ్మల్ని చూస్తూనే ఉన్నాను..." అంది.

"అలాగా!... రండి... కూర్చోండి..." అన్నాను వేరే కుర్చీ చూపించి.

"కూర్చోవటమెందుకండీ.. వెళ్ళిపోతాను ...ఇంతకూ మీరిప్పుడు రాస్తున్నది కథా, నవలా ?"

ఆమె మాటలకు ఆశ్చర్యపోయాను

తనకు నచ్చిన ఓ పుస్తకం తీసుకొని, "రేపు మా యింటికి 'టీ' తీసుకోవటానికి రావాలి మీరు. నామాటే మా అమ్మగారి మాటాను" అనిచెప్పి వెళ్ళిపోయింది.

* * *

ఆఫీసునుంచి ముందు మా గదికి వచ్చి, టాయ్‌లెట్ అయి, మామూలుగానే, వశిని వాళ్ళ యింటికి వెళ్ళాను ఆ సాయంత్రం. ఖాళీగా యున్నాన్లో అక్కడే గడపటం అలవాటైంది ఈ మధ్య.

వాళ్ళలో పంకి అడుగు పెట్టేసరికి, ముందు గదిలో ఓ అపరిచితవ్యక్తి కనిపించాడు. అతన్ని గురించి ఊహించుకుంటూ వెళ్ళి మరోకుర్చీలో కూర్చున్నాను.

ఈలోగా లోపలినుంచి వశిని కాఫీతెచ్చి, 'మీరు వచ్చారా' అంటూ తిరిగి నాకొక్కా వెళ్ళి నాకూ కాఫీ తీసుకొచ్చింది.

"ఇతను మా బావగారు! పేరు రమణ

కావి, ఇద్దరూ ఆడవ మాటలే ఏవి మయ్యాయి.

నేను వశినిని మనస్ఫూర్తిగా ప్రేమించాను. ఆమె నడవడిలోనూ నాకు అనుకూలమైన భావాలు ఉన్నట్లు తెలుస్తోంది. అవే లేకపోతే నా గదికి వచ్చి గంటల తరబడి కూర్చుని కబుర్లు చెప్తుందా ? నా వెంట సినిమాలకనీ, షికార్లకనీ తిరుగుతుందా? మా అనుబంధం పట్ల విశాలమ్మ గారూ సుముఖంగానే కనిపిస్తున్నారు. లేకపోతే మా నమవురు చూసి కూతుర్ని మందలించేది కాదా, నన్ను హెచ్చరించేది కాదా? మా యిద్దరి పెళ్ళి విషయం డైరెక్ట్‌గా నేను కదిలించుకోవటం కంటే మా తల్లిదండ్రులను పిలిపించి వాళ్ళతో 'మరం' అనిపిస్తే హుందాతనంగా ఉంటుందనిపించి- వివరంగా అన్నీ నా... నేనే




అనవండం, తృప్తితో వరిలేను మీకు. ఎంతో మంది కన్నెలను పెళ్ళి చూపుల్లో చూశారు. ఏంతసేపూ మీ గురించి మీరు ఆలోచించుకొన్నారేగాని వాళ్ళలో ఒక్కర్ని కూడా అర్థంని అనలేక పోయారు. చివరికి నేను నచ్చానన్నారు. నా కంటే కూడా నా కాటుక కళ్ళు, నవ్వు అమితంగా నచ్చాయి అన్నారు. దీనిబట్టి అర్థమయ్యేది మీకు కావలసింది బాహ్యసౌందర్యమైన అందం మాత్రమే. మీరనవల్లో చిక్కునా ధ్వనించే ఆత్మసౌందర్యం మాట వట్టి బూటకం అన్నమాట.

తర్వాత మీరు నన్ను సినిమాలకు రమ్మన్నారు నేను కాదనకుండానే వచ్చాను. చిన్నతనం నుంచీ మా మమ్మీ నాకు ఎంతో స్వేచ్ఛ యిచ్చింది దాంతోపాటు నా హద్దూ లేమిటో కూడా నాకు నేర్పింది. నేను మీతో కొంచెం చనువుగా ఉండేసరికి- ఆ చనువును వేరేగా అర్థం చేసుకొని నన్ను ప్రేమిస్తున్నాను అంటూ మీ అభిప్రాయం ప్రకటించారు. అప్పుడే నా అభిప్రాయమేమిటి అని ఏనాడైనా అడగలేదు. మీమీదగల గౌరవం కొద్దీ నిర్మొహమాటంగా నా భావం చెప్పలేక పోయాను. 'మౌనం అంగీకారం' అన్న సెంటిమెంట్‌కు లోనై- వాలో పెళ్ళి జరిపించమని మీ పెద్ద వాళ్ళకు చెప్పినట్లు నెళ్ళి నాకు నచ్చలేదు మీ పద్ధతి. మా బావ రమణ మీకు భిన్నమైన వ్యక్తి. మీ అంతటి హోదాగల ఉద్యోగం అతనికి లేదు. మీలా రచనల పేరుతో ప్రజలను అమ్ముకోవటం మా బావకు చేతకాదు ఏది లేకపోయినా మా

వేను రచనలు చేస్తానని అప్పుడే ఈమెకు ఎలా తెలిసింది ?

"నాకు తెలుసులెండి ... మీరు కథలు రాస్తారు ... పేరు మురళి ... మీ మిగతా వివరాలు కావాలన్నా చెప్పేస్తాను" అంది పెద్ద జ్యోతిష్కురాలిలా పోజు పెట్టి.

సమాధానానికి బదులు నవ్వుగా నవ్వి ఊరుకున్నాను.

"ఇదుగోండి...ఆ మధ్య పత్రికలో వడ్డ మీ ఫోటో. ప్రొద్దున వెన్నాల పాటంతో వచ్చింది" అంటూ ఓ నలిగిన కాగితాన్ని నా టేబిలు మీద పెట్టింది.

ఆ కాగితంలో కొంతకాలం క్రితం పత్రికవాళ్ళు వేసిన నా ఫోటో - వివరాలు ఉన్నాయ్.

నా ఫోటోకు పట్టిన దుర్గతికి కించిత్ విచారపడి, 'ఇదన్నమాట సంగతి' అన్నాను.

"మీ రచనలు చాలా చదవానండీ. పత్రికలో సీరియల్‌గా వచ్చింది చూడండి, 'బ్రతుకు పంజరం' అనవల చాలా వాస్తవంగా ఉందండీ. ఇకముందు కూడా మీరు అలాంటి రచనలే చెయ్యండి. మా అమ్మగారు కూడా మీ రచనలు చదువు తారు. ఆమె కూడా మీ అభిమాన పాఠకు రాలేనండీ!" అంటూ చాలా కలుపుగోలుగా మాట్లాడింది.

ఏదోకొంచెం చెయ్యితిరిగిన రచయితనను కొంటే, నా కేసలహాలు ఇవ్వగల స్థితిలో ఉంది ఈమె! దీన్నిబట్టి నళినికి సాహిత్య జిజ్ఞాస బాగానే ఉన్నట్లు తోస్తోంది. ఇలాంటి వాళ్ళతో పరిచయం అవసరమే కాకుండా అవశ్యంకూడా.

"అలాగ! మీరిచ్చిన సలహాకు కృతజ్ఞత లండీ" అన్నాను.

తర్వాత నాతో ఆ మాట, ఈ మాట మాట్లాడి నా పుస్తకాల షెల్ఫ్‌లోంచి

గుంటూరులో ఉద్యోగం చేస్తున్నాడు" అంటూ పరిచయం చేసింది.

మర్యాదపూర్వక అభివాదాలయ్యాక — వేను రచయితనని తెలిసి సంతోషం వ్యక్తం చేశాడు.

తర్వాత అతడి మరికొన్ని వివరాలు తెలిశాయి. చేస్తున్నది బిడుగు బోడుగు నేని గుమాస్తాగిరి. నాకంటే ఆర్థికంగా చింతో వెనకబడి వున్నట్లు అతడి వాలకమే చెబు తోంది. ఉద్యోగపరంగా తీసుకొంటే, నాది పెద్ద రేంక్. డబ్బు కొరత అనేది నేను పుట్టి బుద్ధెరిగాక ఎరుగను.

వాని కూడా అతణ్ణి పట్టించుకోకుండా ఫ్రీగా మూవ్ అవుతూ నాతోనే మాట్లాడటం మొదలు పెట్టింది.

* * *

"ఏ పిల్లా వచ్చదు నీకు ఈ జన్మలో. ఒకతేమో నలుపంటావ్, ఒకతేమో తెలుపు అంటావ్, ఓకి చదువుకోలేదంటావ్, ఓకి చదువుకున్నా నిన్ను అర్థం చేసుకోలేదంటావ్. ఎందుకిలా మా ప్రాణాలుతీస్తావ్? నీ కెలాంటి పిల్లయితే నచ్చుతుందో ఆ భగవంతుడికే తెలియాలిరా. అసలీ డొంక తిరుగుడు ఎందుకుకానీ, నువ్వెవరినైనా ప్రేమించావేమో అది చెప్పు కానీ కట్నం లేకపోయినా, మన కులం కాకపోయినా దాన్నే మా కోడలిగా తెచ్చుకుంటాం..." ఇవి ప్రతిసారీ మా వూరు వెళ్ళినప్పుడు మా నాన్న అనే మాటలు. ఆయన అభిప్రాయపడుతున్నట్లు ఇంతకుముందు జరగలేదు

మావూరు వెళ్ళి వచ్చాను. ఈ మాట నళినికి చెప్పాను.

* * *

మూడు రోజులు ఆఫీసు పనిమీద హైదరాబాద్ వెళ్ళి తిరిగి వచ్చాను. వస్తూ క్రింది వాటాలో చూస్తే నళిని వాళ్ళుండే భాగం తాళం పెట్టివుంది 'బజారు పనిమీద వెళ్ళి వుంటారులే' అనుకొని, అమ్మానాన్న వచ్చేది రేపేనన్న సంగతి గుర్తు వచ్చి — ఇల్లంతా నీటుగా సర్ది వుంచాలని త్వర త్వరగా గదికెళ్ళాను.

తలుపు తీసి చూస్తే - క్రింద ఓ కవరు కనిపించింది. ఎవరో కిటికీలోంచి లోపలికి విసిరినట్లుంది.

'ఎవరు రాసి వుంటారా' అని ఆతృతగా దాన్ని విప్పి చూస్తే—

"మురళి గార్కి,

ఈ ఉత్తరం మీలో అలజడిని రేకెత్తి స్తుంది. నాకు కావలసిందీ అదే. వింత రచయితలైనా విజ్ఞానజాలు గుర్తించాలన్నదే నా తపన

మురళిగారూ! మీ మనస్తత్వం నాకు బాగా తెలుసు. మీరు పట్టి స్వార్థపరులు. వ్యక్తిగతంగా మీరు సాధించిన ఘనకార్యాలు, చేసిన పనులు— అన్నీ నాకు చెప్పారు. వాటిని బట్టే మిమ్మల్ని అలా అంచనా వేయ గలిగాను.

మీ తల్లిదండ్రులు మిమ్మల్నొక ఇంటి వాడిగా చూడాలని వింత మనసుపడుతున్నా కాదంటూనే వచ్చారు ఇంతకాలం. వాళ్ళ

భావాలకు కూడా ప్రాధాన్యత, విలువ యిచ్చేవాళ్ళంటే నేను ఇష్టపడతున్నాను. నా అభిప్రాయాన్ని అమ్మకు చెప్పాను. ఆవిడ నా మాటను ఎప్పుడూ కాదనదు. పేను అర్థికంగా లేనివాళ్ళం కాబట్టి, మా బావ కోర్కె ప్రకారం మా వివాహం రేపు గుంటూరు రిజిస్ట్రార్ ఆఫీసులో జరగటానికి ఏర్పాట్లైనాయ్.

నావల్లేమైనా తప్పుజరిగివుంటే, నా మాటలు మీ మనస్సును నొప్పించి వుంటే క్షమించండి. నలుగురికీ చెప్పేముందు మీరు ఆచరించగలిగి వుండాలి. అప్పుడే మీరు రచయితగానే కాకుండా — సంపూర్ణవ్యక్తిగా గుర్తింపబడతారు

మా వివాహాన్ని మీరు ఆమోదించక పోవచ్చు. నా పెళ్ళికి రాకపోవచ్చు కానీ, మా పెళ్ళి అయ్యాక మీ ఆశీర్వాదంకోసం మేంతప్పకుండా వస్తాం.

ఇట్లు, మీ హితైషి
నళిని"

ఆ ఉత్తరంచదివినాకు భూమిఅంతా గుండ్రంగా తిరుగుతున్నట్లనిపించింది. 'ఆడది అంటే ఏమిటో, ఆమె కోరుకొనేది ఏమిటో అంతుచిక్కని విషయం రా బడుద్ధాయ్' అంటూ నాలోని రచయిత చెన్నుమీద చరిచాడు.

అందిన వస్తువును పోగొట్టుకున్నట్లు ఫీలవుతూ మంచంమీద కూలబడ్డాను.

రేపు అమ్మ నాన్న వస్తారు. జరిగింది వాళ్ళకు ఏమనిచెప్పాలి? ఆ పెద్దలను ఎలా సమాధానపరచాలి? అవమాన జ్వాలలో రగులుతున్నా ఆలోచించక తప్పటంలేదు నా మనసుకు. ●

త్వరలో! జీవిత గమ్యం సీరియల్!